


మాడభూషి దివాకర్

ధఁల్లా మండి పోతున్నాడు సూర్యుడు.

సుబ్బారావు నెమ్మదిగా నడుస్తున్నాడు. అతను అంత పొడుగూ కాదు, పొట్టీకాదు సుబ్బారావుకి ఫలానా యూనివర్శిటీ వాళ్లు నువ్వు ఫలానా శాస్త్రంలో మాస్టర్ వని చెప్పి స్టాంపు గుద్ది ఇచ్చిన సర్టిఫికేటూ, పదేహేడేళ్లొచ్చి నప్పట్నించీ జాగ్రత్తగా పెంచుకున్న నాగేశ్వర్రావు మీసమూఁ ఉన్నాయ్. జేబులో పర్సూ, కలం కూడా ఉన్నాయి. పర్సులో ఎంతుందో తెలీదు. కలంలో మాత్రం సిరా నిండుగా ఉంది.

సుబ్బారావెళ్లేది ఇరవయ్యేదో ఇంటర్వ్యూకి. అంచేత గుండె వేగంగా కొట్టుకోడం లేదు. సుబ్బారావు ఉద్యోగం కోసం కాళ్ళరిగేట్లుగా తిరుగలేదు కాని చెప్పులరిగేట్లుగా తిరిగేడు. ఏమాట కామాటే చెప్పుకోవాలి. ఫలితం మాత్రం శూన్యం. మొదటిసారి ఇంటర్వ్యూకి ట్రిమ్‌గా టాయిలెట్ అయి నీట్‌గా డ్రస్ చేసుకొని వెళ్లేడు. బయటకొచ్చే సరికి నాస్టీగా తయారయ్యేడు. అది వేరే సంగతి. ఈ సారి చాలా మామూలుగా వెళ్తున్నాడు. వెళ్తూ

వెళ్తూ అనుకున్నాడు 'ఈ సారన్నా ఉద్యోగం వస్తే బావుణ్ణని'. బావుంది, ఇరవై య్యేడు సార్లు రానుద్యోగం ఇప్పుడొస్తుందా? బాగున్నది, ఇరవైయ్యేడు సార్లు రాకపోవడం కాదు. ఇప్పుడొస్తుందన్న ఆశ.

ఇంతలో చిన్నప్పుడు అంటే బాచిలర్ డిగ్రీ చదువు తున్నప్పుడు తన వెనక కూర్చునే వెంకట్రావ్ కనిపించేడు. సుబ్బారావు పలకరింపుగా కనుబొమ్మ లెగరేశాడు. వెంకట్రావ్ స్కూటర్ని సుబ్బారావు ప్రక్కన ఆపాడు సుబ్బారావు వాచీ చూసుకున్నాడు. 'పదిన్నర. ఫర్వాలేదు గంట టైముంది' అనుకుంటూ వెంకట్రావ్ కేసి చూసి నవ్వాడు.

వెంకట్రావ్ నెమ్మదిగా చప్పుడు చేయకుండా నవ్వాడు. ఆ నవ్వే కాలేజిలో ఉండగా ఎందరో అమ్మాయిల గుండెల్లో గుబులు పుట్టించిందని సుబ్బారావుకు తెలీదు. వెంకట్రావ్ మార్కు లేయించుకొని పాసయ్యాడని తెలుసు. మిత్రు లిద్దరూ గీతాకేఫ్ అనబడే కాఫీ హోటల్లో ఎదురెదురుగా కూర్చున్నారు. ఇద్దరూ భోంచేసే బయల్దేరారు కన్క ఒన్ బై టూ కాఫీ మాత్రం లాంఛన ప్రాయంగా సిప్ చేస్తున్నారు.

ప్రస్తుతం వెంకట్రావ్ ఓ పెద్ద కంపెనీలో మేనేజర్ అని తెలుసుకొని తెగ ఆశ్చర్యపడి పోయేడు సుబ్రావ్. ఎమ్.కామ్ ఫస్టు క్లాసులో పాసయి రెండేళ్ళయినా, ఇంకా ఇంటర్వ్యూకివెళ్తున్న సుబ్బారావుని చూసి వెంకట్రావ్ మూర్ఛపోలేదు కాని జాలి పడ్డాడు. కథా కమామిషూ ఏమిటయ్యా అంటే వెంకట్రావ్ లక్షణంగా లంచమిచ్చేసి మేనేజర్ సీటు కొనుక్కున్నాడు. సుబ్బారావుకు అదంటే గిట్టదు. మేనేజర్ సీటంటే కాదు. లంచ మివ్వడమంటే! లంచం అనేది సైనేడు కంటె ప్రమాద భరితమైనదని అతగాడి ఉద్దేశ్యం! అందుకే నీ'కుద్యోగం' రాలేదన్నాడు వెంకట్రావ్. 'అలా ఉద్యోగం చెయ్యడం నా ఆదర్శాలకే విరుద్ధం' అని గొంతు చించుకున్నాడు సుబ్బారావు.

అలా చర్చించుకున్న తర్వాత ఏతావాతా వెంకట్రావ్ తేల్చి చెప్పిందేమిటయ్యా అంటే, యిప్పుడు సుబ్బారావుని ఇంటర్వ్యూ చెయ్యబోయే ఆఫీసరు కాస్త తినే రకమేననీ, అతగాడు తనకి అంటే వెంకట్రావ్‌కు తెల్సుననీ!!

ఏతావాతా అంతా వినేసరికి టైఫాయిడ్ తిరగబెట్టిన వాడిలా అయిపోయేడు సుబ్బారావు. లంచమిచ్చి ఉద్యోగం సంపాదించటమే తన కిష్టమైతే ఇరవై ఎనిమిదో సారి ఇంటర్వ్యూ కెళ్లాల్సిన అవసరంలేకనే పోనను కున్నాడు. అదేమాట వెంకట్రావ్‌తో అన్నాడు కూడా! సుబ్బారావు చెయ్యి ముందుకు జాడించి, మళ్ళీ వెనక్కి తీసికొని వాచీవంక చూసాడు. పదకొండుంబావు.

ఇంటర్వ్యూ ఏ ఫలంతో మొదలయి

అరగంట జరిగింది. ఇంటర్వ్యూ బాగానే చేసేను కానీ అదృష్టం ఎలా ఉందో అనుకుంటూ ఇంటిదారి పట్టేడు. గీతాకేఫ్ చూసేసరికి వెంకట్రావూ, అతని మాటలూ గుర్తొచ్చి గుండెలు అసహ్యంతో జలదరించేయి.

అంతట్లోనే హోటల్లోనుంచి వెంకట్రావొచ్చేడు. ఇంటర్వ్యూ ఎలా జరిగిందని అడగలేదు సుబ్బారావుని. ఆతనికి తెల్సు ఈ ఉద్యోగం సుబ్బారావుకి రావడం, రాకపోవడం ఇప్పుడు జరిగిన ఇంటర్వ్యూమీద ఆధారపడి లేదని .

సుబ్బారావు కిష్టం లేకపోయినా వెంకట్రావ్ బలవంతంమ్మీద అతని స్కూటర్ ఎక్కి కూర్చున్నాడు. ఇల్లు చేరేంతవరకూ. 'ఆలోచించు' అని వెళ్ళిపోయేడు వెంకట్రావు. తలూపేదేగాని ఆ వ్యవహారం సుబ్బారావ్‌కి సుతరామూ ఇష్టం లేదు.

---

# అనంతం!

'మునింటి ఎదురు పిల్ల కన్పించదే' వదినా?

'ఏ పిల్ల'

'అదే రెండు జడలేసుకొంటూంటుంది'

'ఒక జడలో పువ్వుకూడా పెట్టుంది'

'కాదు కాదు ఈ అమ్మాయి పువ్వులు పెట్టదు'

'ఆ అమ్మాయా! వాళ్ళింటికి రాడూ ఒకతను.'

'ఎవరూ?'

'అదే కళ్ళద్దాలు పెట్టుకొస్తాడు'

'నల్లకళ్ళద్దాలేగా'

''కాదు... తెల్లవి...లావుపాటి అద్దాలు ... అతన్తో సినిమాకెళ్ళింది'

'అబ్బెబ్బే.... నేనింతకుముందే అతన్ని చూస్తేనూ.... ఇంకొకతనితో కలిసి వెళ్తున్నాడు'

'ఎవరితో'

'ఆ...పొడుగ్గా వుంటాడు చూడూ!'

'ఏదీ గీరల చొక్కాలు తొడుక్కొని తిరుగుతూ...'

'నా మొఖం... తెల్లబట్టలేసుకెళ్తాడు చూడు'

పదిసార్లవరకూ ఇంటర్వ్యూ కెళ్ళిన సుబ్బారావు కోసం ఆత్రంగా ఎదురుచూసే వాళ్లు ఇంటిల్లపాదీ పదకొండో సార్నించీ మానేశారు సుబ్బారావు ఆత్రంగా ఆలోచించాడు ఇచ్చేవాడు ఇస్తుంటే పుచ్చుకునే వాడు మహారాజులా పుచ్చుకుంటాడు అందువల్ల 'ఇచ్చేవాళ్లు మారాలి' అనుకున్నాడు చిన్నప్పట్నించీ గుండెల్లో నాటుకుని, మెదళ్లో పెంచుకున్న ఆశయాల సౌధాల్ని తనే కూలదొయ్యడం జరగని పని ఉద్యోగం రాకపోతే ఉరైనా పోసుకుంటాను కానీ లంచమిచ్చి మాత్రం కొనుక్కోనని ఘట్టిగా తీర్మానించేసుకున్నాడు.

మూడ్రోజులు పొయ్యేక తను ఇరవైతొమ్మిదో సారి ఇంటర్వ్యూకి వెళ్ళక తప్పదని తెల్సిందతనికి నిట్టూర్చేడు. "ట్రై అండ్ ట్రై ఎగైన్ అంటిల్ యూ సక్సీడ్" గుర్తొచ్చింది కొండంత

---

'ఇంకా నయం అత నేమో ప్రక్కింటమ్మాయితో కలిసి క్రికెట్ మాచ్ కెళ్ళాడని మా చంటోడు చెబితే'

'ఎవరితో?'

'అదే పొట్టిగా నల్లగా వుండదూ. .'

'అవునవును. పేద్ద ఫేషన్ గా పాంటూ షర్టూ కూడ వేసుకొంటుంటుంది'

'ఖర్మ.. యీ పిల్ల ఎప్పుడూ చీర లే కడ్తుంది'

'ఇంకా నయం చీరలు కట్టేపిల్ల ఇంట్లో నిద్రపోతుంది. సాయంత్రం స్నేహితురాలు పార్టీకి పిలిచిందట వెళ్లాలని నాతో చెప్తే!'

'ఏ స్నేహితురాలు'

'అదే రెండు జెడలు వేసుకొంటుంటుంది'

'ఒక జడలో పువ్వుకూడా పెడ్తుంది.

'కాదు కాదు ఈ అమ్మాయి పువ్వులు పెట్టదు'

పాఠక మహాశయా! అనంతమైన యీ వదినా మరదళ్ళ సంభాషణను న్యూస్ ప్రింట్ భావంవల్ల అంతం చెయ్యాడమైనది.

—'భవాని'

శో. వి

ధైర్యం వచ్చింది అప్పుడే వెంకట్రావూ వచ్చాడు

ఇన్‌ఫీరియారిటీ వల్ల, వెంకట్రావ్‌తో మాట్లాడ్డం ఇష్టం లేక దొడ్డిదోవన బైట పడ్డాడు సెంటర్లో కిళ్ళీకొట్టు పక్కన కుర్చీలో కూర్చుని, సిగిరెట్ పీలుస్తూ, వెంకట్రావ్ తిరోగమనానికై ఎదురు చూస్తున్నాడు కాసేపటికి వెంకట్రావెళ్ళి పోయాడు వెంకట్రావ్‌తో పాటు సుబ్బారావు తండ్రి కూడా వెళ్లేడు

మరో నాల్రోజులకి సుబ్బారావుకో లెటరొచ్చింది అందులో 'ఈ సుబ్బారావుకి పంపాల్సిన అప్పాయింట్‌మెంట్ ఆర్డరు మరొకరికి పంపటం జరిగిందనీ, జరిగిన పొరపాటుకు చింతిస్తున్నామనీ, మర్నాడే వచ్చి ఉద్యోగంలో చేరమనీ' ఉంది అందరూ సుబ్బారావుకి ఉద్యోగం వచ్చిందని సంతోషించారు ఇరవై తొమ్మిదో సారి ఇంటర్వ్యూకి వెళ్లాల్సిన బాధ తప్పినందుకు సుబ్బారావు సంతోషించేడు


అశోక

# ఆంగ్లేయబోధిని

గ్రంధకర్త విద్వాన్ A సుబ్బారాయగుప్త, M A , B O L , B Ed.

(Retired Lecturer and Research Scholar)

ఈ పుస్తకము పిన్నలకు, పెద్దలకు ఆంగ్లములో అక్షరాభ్యాసము రానివారుకూడా మా ఆంగ్లేయబోధిని సహాయంతో అందరు 60 దినములలో నేర్చుకొనవచ్చును మా ఆంగ్లేయ బోధిని బాల బాలికలకు చాలా సహాయపడు మిత్రుడు మా ఆంగ్లేయ బోధినిలో ఇంగ్లీషుకు ఉచ్చరణ (Pronounciation) పలుకుటకు తెలుగులో వ్రాయబడియున్నది ఇదికాక మా ఆంగ్లేయబోధినిలో ఇంగ్లీషుకు తెలుగు గ్రామరు, వ్యాసము (Essay writing), ఉత్తరములు వ్రాయుట (Letter writing), సామెతలు (Proverbs), కథలు (Stories) మున్నగు విషయములు చక్కగా సులభశైలిలో వ్రాయబడియున్నవి సుమారు 600 పేజీలు గల పుస్తకము వెల రూ 10-00 పోస్టేజి అదనము

బాలసరస్వతీ బుక్ డిపో,

విద్యా విషయక ప్రచారకులు,

6, సుంకురామశెట్టి వీధి, మద్రాసు-600001 ఫోను 29868